



చీకటి నిండిన ప్రపంచంలో తన హెడ్ లైట్లకాంతితో పాపిటతీసుకు పోతోందాబస్సు. సమయం రాత్రి తొమ్మిది. సాయంత్రం టెక్కలినుంచి బయల్దేరింది. మరో అర గంటలో శ్రీకాకుళంలో ఆగుతుంది. పల్చ పల్చగావున్న పాసింజర్లు నిద్రమత్తులో వూగు తున్నారు.

కండక్టరు యినపకడ్డీమీద టకటకాకొట్టాడు. నెమ్మదిగా ఆగింది వెళ్తున్న ఆ బస్సు.

"నాతవలస దిగండి" అరిచాడు కండకరు.

కిటికీలోంచిచూస్తే అక్కడెక్కడా వూరు కనబడేదు మెయిన్ రోడ్డుక ఎడం పక్కన సన్నటి కంకరరోడ్డు మాత్రంవుంది. రెప్పల్ని మరీవిప్పి సారిస్తే సుదూరంగా యెక్కడో రెండు దీపాలు కన్పించాయ్. బహుశా అదేనేమో నాతవలస.

"నాతవలస దిగారా?" యింకోసారి గొంతు చించుకున్నాడు కండక్టరు.

కానీ, యెవరూ దిగలేదు.

సుందరి మట్టుకు బస్సెక్కింది.

బస్సు నెమ్మదిగా కదిలి వేగాన్ని పుంజు కుంది. లైట్లుఆరిపోయి బస్సులోకూడా చీకటి అలుముకుంది.

"రాజశేఖరా మోజుతీర్చలేనురా-రాజసాన ఏలరా!" చీకట్లో సుందరి పాటందుకుంది. బస్సులోకొస్తున్న గాలిలో ఆమె తియ్యటి స్వరంకల్పి మెలికలు తిరిగింది. మత్తువదిలి పోయింది పాసింజర్లకి. చీకట్లో ఆమె మూర్తిని చూశ్లేకపోయినా ఆ మృదు మధురగాత్రాన్ని మటుకు వింటూ యింకో మత్తులో కొట్లాడు తున్నారు.

ఆమె నెరిగిన పాసింజర్లు "సుందరా! వయసు మళ్ళినా గొంతులో పసతగ్గలేదు. పదహారేళ్ళపిల్లలా పాడ్తుంది. అవునూ సంపా దనమీద మోజుపెరిగా రాత్రుళ్ళుకూడా యెక్కు తుంది బస్సులు?" అని అనుకుంటుంటే. యెరగనివాళ్ళు కండక్టరు లైటేస్తే బావుణ్ణు ఆమెనోసారి చూడొచ్చు అనుకుంటున్నారు.

సుందరికి రాత్రి పగలూ తేడా తెలీదు గుడ్డిది. వయసు ముప్పైఅయిదు పైనుంటుంది.

గత పదిహేనేళ్లగా సుందరికియిదే వృత్తి. ఉదయం శ్రీకాకుళంనుంచి బయలుదేరే ఫస్ట్ బస్సెక్కుతుంది. పాటలుపాడి ప్రయాణీకుల దగ్గర డబ్బులడుక్కుని, ఆ బస్సాగిన వెంటనే దిగిపోయి మరో బస్సెక్కుతుంది. అలా బస్సులు మారుతూ మధ్యాహ్నానికి టెక్కలి చేరుతుంది. యే కాఫీహోటల్లోనో కాస్త టిఫిను గొంతులో పడేసుకుని మళ్ళీ అక్కడబస్సెక్కి-అలామారుతూ సాయంత్రం ఆరు గంటలకి శ్రీకాకుళం చేరుకుని మురికిపేటలో వున్న తన ఒంటరిగూటికి చేరుకుంటుంది. గత ఆరు నెల లుగా తనవృత్తికాలం రాత్రి పదిగంటలవరకూ పెంచింది. ఆరూటు కండక్టర్లకీ, డ్రయివర్లకీ, సుందరంటే జాలీ, ఆపేక్ష ఆమెదగ్గర టికెట్ డబ్బులు వసూలు చెయ్యరు సరిగదా ఆమె బస్సులో కొస్తే ఆ గొంతువిందామని ఆశపడ్తూ వుంటారు.

యెన్నోలోపాలు పెట్టిఆమెని పరమకురూపిని చేసిన ఆ చతుర్ముఖుడు గొప్పగళాన్ని మాత్రం ఆమెకి ఆపాదించి యిక బ్రతుకుపోపొమ్మని లోకంమీదికి వదిలాడు. సంగీతానికి రాళ్ళు సైతం ద్రవిస్తాయంటారు. బహుశా ఆమె లాంటి వాళ్ళ గాత్రానికేనేమో! ఆమెకి చాలా రాగాలుతెల్సు.

జయదేవుడి అష్టపదులూ-త్యాగరాజకృతులే గాకుండా చాలా సినిమా పాటలుతెల్సు. కొత్త సినిమా విడుదలయితే దాంట్లో పాటమర్నాటి బస్సులో సుందరి గొంతులోంచి జాల్వారు తుంది. ఆమెలో అదో ప్రత్యేకత.

పాట పాడ్డం, డబ్బులు అడుక్కోడం అయ్యాక తిన్నగావచ్చి కండక్టరు పక్కన కూర్చుంది.

"ఇవ్వాళ యేమాత్రం సంపాదించావ్ సుందరీ?" అడిగాడు కండక్టరు.

"పదిన్నర" చెప్పింది సన్నటి కోమలమైన కంఠంతో. చీకట్లో ఆమె మాటా-పాటావిని యీ సుందరి చాలా సౌందర్యవంతురాలని చాలా మంది మోసపోయిన సందర్భాలు చాలా వున్నాయ్.

"నీ సంపాదనేబావుంది సుందరీ-అవునూ యివ్వాళ నాతవలసలో యెక్కావేంటి?"

"దీనిముందు బస్సులేటు"

"మరిసరాసరి శ్రీకాకుళం వచ్చేస్తున్నావా?"

"వుహు చిట్టువలసలోదిగి పాతపట్నం బస్సు పట్టుకు వచ్చేస్తాను."

"అనకూడదుగానీ నీకూ ఆశ పెరిగింది డబ్బుమీద"

సుందరి నవ్వు.

శ్రీకాకుళం యింకో ఆరుమైళ్ళుందనగా మళ్ళీ టకాటక శబ్దంచేసి "చిట్టువలస దిగండి"

**మొదటిరోజు సుందరికో ఆలోచనొచ్చింది. వాడు అద్భుతంగా చిడతలు వాయించాడు, తను అంతకంటే అద్భుతంగా పాడగలదు. మరి ఇద్దరూ కలిస్తే డబ్బులవర్షంగదూ? మరుక్షణం అనిపించిందామెకి జీవితానికి సంపాదనకంటే సుఖం కావాలని అదే ఆలోచనలో ఆ చీకటిరాత్రి....**



అన్నాడు కండక్టరు. బిస్సాగింది ముసలమ్మా. విద్రకొచ్చిన చంటిపిల్లా దిగారు సుందరీ దిగిపోయింది. లైట్లేవేలోపే.

బిస్సెళ్ళింది.

ఆ మట్టి రోడ్డుమీద మైలువెళ్తే చిట్టువలస కొండ అంచునుంది. దీపాలు మెరుస్తున్నాయి అస్పష్టంగా. ముసలమ్మ వెళ్ళిపోతుంది. సుందరి మట్టుకు ఒంటరిగా సాయంత్రమే మూసివేసిన జాలినాయుడు టీ కొట్టుదగ్గర నిలబడి యెదురుచూస్తుంది పాతపట్నం బస్సుకోసం. గాలిచేసే అల్లరితప్ప మరో అలికిడి లేదు అక్కడ.

అరగంటయింది. ముప్పావుగంటయింది బస్సురాలేదు.

ఆ బస్సులోవెళ్ళిపోయినా బావుండేది. విజమే ఆ కండక్టరన్నట్టు రబ్బుమీద ఆశ పెరిగింది నాకు అని విసుక్కుంది సుందరి.

రెండు, మూడు సైకిల్‌బెల్లులు విన్పించాయి.

"ఇంటర్‌వెల్ దాకాబాగానేవుందిరా-ఆకొత్త గుంటకూడా బాగానే చేసింది. తర్వాత చంద్రమోహన్‌గాడు ఆశ్రమానికెళ్ళడం అక్కడ గొడవ చాలా బోరేసుకొచ్చింది"

శ్రీకాకుళంలో ఫస్టుషో వదిలినట్టున్నారు. చూసొస్తున్నజనం అలా మాట్లాడుకుంటూ పోతున్నారు.

ఆ శబ్దాలు దూరమయ్యాయి. కాస్సేపటికి యింకో సైకిలు చప్పుడు.

ఆ సైకిల్‌మీద వొంటరిగా వస్తున్న మనిషి యెత్తుగా తుమ్మదుంగలావున్నాడు. వాడికి జాలినాయుడు టీ కొట్టుదగ్గర వొంటరిగా నిలబడున్న సుందరి కన్పించింది. అనంతరం వాడిలో ఆలోచన మెరిసింది. చప్పుడు చెయ్యకుండా సుందరికి దూరంగా స్టాండ్‌వేశాడు.

సుందరికి కళ్ళున్నాయని భ్రమపడ
ఆ బండాడు చప్పుడు చెయ్యకుండా ఆవె
వెనకనుంచేవెళ్ళి రెండు చేతుల్తో ఆమె నడుం
అందుకున్నాడు.

అరిచింది బక్క సుందరి.

నోరుమూసి ఆమెని పాకలో కుదేశాడు.

ఆమెమీదపడి ఆవేశంగా ఆమె అవయవాల్ని
తడుముతున్నవాడి చేతులకి ఎముకలు తగు
లుతున్నాయా చీకట్లో.

సుందరి గింజుకుంటుంది.

ఆమె వ్యతిరేకానికి వాడిలో ఆవేశం
మరింత పెరిగి ఆమె మీదిమీదికి జరుగు
తున్నాడు.

సుందరి గొంతు తడారిపోయింది. అచేత
నంగా పడుండిపోయింది.

* * *

మర్నాడు శ్రీకాకుళం టు టెక్కలి బస్సు

మన్నికకు ప్రసిద్ధిచెందినవి.
అశోకా పెన్స్
& బాల్ పెన్సు
REGD. No. 143646
అశోకా పాళీలు
లాంగ్ లైఫ్ పాయింట్లతో
తయారు చేయబడుచున్నవి.
అశోకాపెన్ వర్క్స్, తెనాలి. (ఆంధ్ర)

సినీ తారలు
శ్రీదేవి, సుజాత, జయసుధ, జయప్రదల ఫోటోల సెట్టు 5 రూ. ఏయన్నార్, ఎన్టీఆర్, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజుల ఫోటోల సెట్టు 6 రూ. తెలుగు, హిందీ తారల అడ్రసులు (ఫోను నంబర్లతో సహా) గల పుస్తకం 2 రూ. ఎం.ఓ. చేయండి!
వై. కె. మూర్తి
దాసరివారివీధి. విజయవాడ-2



**తెలివి**

మంత్రిగారబ్బాయి మధు పరిగెట్టుకుంటూ ఇంట్లోకొచ్చాడు

"నాన్నారూ! ఈరోజు నామగాడి డబ్బుతో అందరికీ టాక్ లెట్లుకొనిచ్చి ఎలక్షన్స్‌లో గెలిచాను" అన్నాడు ఆనందంగా.

"శభాష్ బేటా.... ఇంక నీకు చదువు అక్కర్లేదురా!" అన్నారు మంత్రిగారు.

—పి. బాబూరావు (విశాఖపట్నం)

రూటులో సుందరి కన్పించలేదు. యే బస్సులోనూ ఆమె గంధర్వగానం విన్పించలేదు. ప్రకృతిలో ప్రళయం ఏర్పడ్డా పట్టించుకోకుండా వచ్చే సుందరి ఆ రోజు రాకపోవడంతో అందరికీ ఆశ్చర్యమేసింది.

* * *

వాడి వయసు మహావుంటే పాతికలోపు. తెల్లగా అందంగానేవున్నా మురికిబట్టలు కంపుగొడ్తున్నాయి.

ఆముదాలవలస స్టాండ్‌లో ఆగిన ప్రతి బస్సులోనూ ఎగబడి, చేతిలోవున్న చిడతలతో అద్భుతంగా వాయించేస్తూ యిప్పుడొస్తున్న సినిమాల్లో బూతు అర్థాలొస్తున్న పాటల్ని తన బొంగురుగొంతుతో హూషారుగా పాడేసి "బాబూ పుట్టుగుడ్డోణ్ని బాబూ-ధర్మంచెయ్యండి నాయనా!" అని అర్థిస్తున్నాడు.

పాతరూటువదిలేసి ఆముదాలవలసనుంచి పాలకొండ పీరఘట్టాం. పాలకొండవైపువెళ్ళే బస్సుల్లో పాడుకుందామని వొచ్చిన సుందరి తన ఆలోచనవిపక్కనబెట్టి, ఆకుర్రాడ్నే ఫాలో అవుతుంది విశ్మబ్దంగా.

"పాపం చిన్న వయసు-యే తల్లికందో, యెంత అందంగా వున్నాడో చూడు. కళ్ళు లేవట-ఆ పదిపైసల బిళ్ళివ్వండి వాడికి" బస్సులో కూర్చున్న వో భార్య భర్తతో అంటుంది.

విన్న సుందరి పాపం అనుకుంది.

ఆమె తనని వెంబడిస్తుందని తెలీని ఆ కుర్రాడు తన మానాన తను పాడుకుంటూ పోతున్నాడు.

అలా సాయంత్రంవరకూ ఆగిన ప్రతి బస్సులోనూ వాడ్ని పాడనిచ్చింది. జనం

ఆయుర్వేదీయ
బైద్యనాథ్
దంతమంజన్
ఎఱ్ఱ పళ్ళపొడి


కేవలము పళ్ళపొడే కాదు!
ఆయుర్వేద ఔషధము కూడాను!!
దంతములను చిగుళ్ళను గట్టి పరచును
ఇతర టూత్‌పేస్టులు, పళ్ళపొడులు దంతములను శుభ్రపరచును. వీనిలో ఔషధి పదార్థములు లేనందున రోగముల నరికట్టలేవు. కనుకనే భారతదేశములో 90 శాతము ప్రజలకు చిగుళ్ళ బాధ లున్నాయి.

దంతనిపుణులున్నటువంటి కన్స్యూమర్ కౌన్సిల్ ఆఫ్ ఇండియావారిచే ఆమోదించబడింది. ప్రసిద్ధ ఆయుర్వేద ఔషధములను తయారుచేయు శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్ వారిచే లవంగనూనె, వేప, తుమ్మ, శొంఠి, కర్పూరము మొదలగు అనేక అమూల్య వనమూలికలతో తయారు చేయబడినది. బైద్యనాథ్‌వారి ఎఱ్ఱ పళ్ళపొడి వాడుట వలన దంతములు, చిగుళ్ళు దృఢముగా, ఆరోగ్యముగా నుండును.
శ్రీ బైద్యనాథ్ ఆయుర్వేద భవన్ లిమిటెడ్
ఆయుర్వేద ఔషధముల తయారీదారులలో ప్రసిద్ధులు
INTERMARK/DML 197



## నన్ను తప్ప

పాలవాడు పనిమనిషి మంగను ముద్దు పెట్టుకోవడం చూసింది తాయారు.

"రేపట్నుంచీ నువు పాలు పోయించుకో వద్దు. నేను పోయించుకుంటాలే...." చెప్పింది పనిమనిషి మంగతో.

"అయ్యో....వాడు నన్నుతప్ప ఎవర్నీ ముద్దెట్టుకోడమ్మా!" అంది పనిమనిషి మంగ గాబరాగా.

—ఈ. వెంకటేశ్వరరెడ్డి (బొల్లవరం)

కిటకిట్లాడ్తున్న ఆ బస్సులో వాడు పాటందుకున్న వెంటనే తనూ అందుకుంది.

ఆమె పోటీకి కుర్రాడు అదిరిపోయాడు.

వాడికి రూపాయొస్తే, ఆమెకి మూడు రూపాయిలొచ్చాయి.

ఇద్దరూ బస్సుదిగారు. వాడు ఆమె దగ్గర కొచ్చి "నేనీ వూరికి కొత్తోణ్ని. యీ రూటు నీదనుకుంటాను" అని రూపాయి చిల్లరా సుందరి కిచ్చేశాడు.

వాడి మంచితనానికి జాలిపడింది. తిరిగి డబ్బులిచ్చేసి.

నీ పేరేంటి?" అడిగింది.

"రాజా" చెప్పాడు.

"నీ కళ్ళు చిన్నప్పుడే పోయాయా?"

"కాదు"

"నా కళ్లు పట్టుకు మధ్యలోనే పోయాయి"

"అంటే....నువ్వూ గుడ్డిదానివే నన్న మాట"

"కాదు"

ఇద్దరూ శంకర్ విలాస్ దగ్గరకెళ్ళి టీ తాగారు.

"మీదేవూరు రాజూ?" అడిగింది సుందరి.

"కాకినాడ" చెప్పాడా రాజు.

"మరక్కడ నుంచెందుకొచ్చావ్?"

"అక్కడ కూడా పోటీ పెరిగి.... పైగా లంక సత్యవతి నన్ను మోసం చేసి డబ్బులు లాక్కుంది"

"లంక సత్యవతెవరు?"

"పొద్దుపోతే బస్టాండ్ కొస్తుంది. వాగా పొద్దోయేక ఎవడె నా దొరికితే బేర మాడుకుని, స్మశానులవైపో, పెంటకుప్పల వెనక్కో తీసుకుపోతుంది. నా డబ్బులన్నీ దాస్తానని అదే కొట్టేసింది.... అందుకే యిక అక్కడ బ్రతకడం యిష్టంలేక యిటొచ్చాను"

అంతా విన్న సుందరికి అన్పించింది వాడి మన స్తత్వం, తన తత్వం ఒకటేనని. వాడు దెబ్బతిన్న చోట వుండలేక ఇటొస్తే, మొన్న జరిగిన దానికి ఇక ఆ సెక్కలేక ఆ శ్రీకాకుళం టు టెక్కలి రూటు వదిలి ఇటొచ్చింది.




ఇవ్వండి; మీ కుటుంబానికొక చక్కని కానుక:

టేప్ రికార్డర్లు

నాణ్యమైనది - ధర తక్కువ

సోనో విజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

టేప్ రికార్డర్ల సేల్సు-సర్వీసులో అగ్రగాములు

Sovarna

పండు వెన్నెలలా పరవశింప జేసే మల్లాది వెంకట కృష్ణమూర్తి రచనలు




దూరం ...... 12·00

ఎన్నో వందల మైళ్ళ దూరంలో వున్నా, ఎన్నడూ ఒకరినొకరు చూసుకోక పోయినా పృధ్వీరాజ్, సువర్చల గుండె తలుపుని ఎలా తెరవ గలిగాడు! చదవండి!




నీతిలేని మనుషులు...10·00

బ్రహ్మదేవుడు కొనువు నొప్పులను మొగాళ్ళనించి ఆడవాళ్ళకి బదిలీ చేసిన జోకు తెలుసా? నీతిలేని మనుషులు' -చదవండి! మీకే తెలుస్తుంది.

* పుస్తకం ధర M.O. చేయండి!

నవసాహితి బుక్ హౌస్

ఏలూరురోడ్, విజయవాడ-2

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియా లాన్సు
★ స్కూలు యూనిఫారంలు ... వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షో రూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట...... విజయవాడ-2.

నరముల బలహీనత, గుప్త రోగములకు
ఉత్తమ చికిత్స:
పెండ్లి ముందు, పెండ్లి తర్వాత
సంప్రదించండి:

Dr. Z. H. ROY
(Govt. Regd.)
Dr. K. Kesava Rao
(Govt. Regd)
ఆసియా క్లినిక్
ఆర్.టి.సి. క్రాస్‌రోడ్,
సంధ్య టాకీస్ ఎదుట,
హైద్రాబాద్-500020,
కృష్ణాటాకీస్‌వద్ద, కడప-1

తెల్లమచ్చలు
మా స్వస్తికా బ్యూటీ తెల్లమచ్చ రంగు సమూలంగా త్వరితగతిని మామూలుగా మార్చును. 2 నెలలకు ఒక సీసా ఉచితంగా ఇవ్వబడును.
తెల్ల వెంట్రుకలుండవు
'పొగడడం మాకు ఇష్టంలేదు. కాని మా 'కేశరంజన్' ఆయుర్వేదిక్ సెంటెడ్ ఆయిల్ తెల్లవెంట్రుకలను నల్లగా మార్చును. మొదట తెల్ల వెంట్రుకలను నల్లవిగా మార్చి అటుపైన నల్లని వెంట్రుకలే వచ్చును. ఈ ఆయిల్ జ్ఞాపకశక్తి, కంటిచూపు వృద్ధి పరచును. లాభము పొందినవారు 1000 పైగా మాకు వ్రాసియున్నారు. లాభం లేకున్న డబ్బు వాపసు. ధర రు. 12. 3 Phials 30/-
SHYAM AYURVED BHAVAN (5)
P.O. Katri Sarai (Gaya)

"మనిద్దరి మనసులు ఒకటే రాజూ" అని రాజుకి చెప్పింది

"నీకేం అయ్యింది?" అడిగాడు రాజు.

మొన్నటి గతం గుర్తుకువచ్చింది సుందరికి.

సుందరిని సలిపిపిండి చేస్తున్నాడా బండవాడు.

అంతలో ఆలస్యంగా వచ్చిన పాతపట్నం బస్సాగింది. దాని హెడ్‌లైట్ల కాంతి పాకలో వున్న ఇద్దరి మీదా పడింది. ఆ వెలుగులో నల్లగా స్ఫోటకం గుంటలతో తినేసిన సుందరి ముఖం పిశాచం ముఖంలా కన్పించింది.

అంతే—

కెవ్వున అరిచాడు వాడు. వాడి ఆవేశం ఆవిరైంది. గుండెలు దడదడ్లాడాయి. పడుతూ లేస్తూ సైకిలు తీసుకుని వెళ్ళిపోయాడు నిజంగా పిశాచం తరుముతున్నట్టే.

అదంతా రాజుకి చెప్పడానికి ఇష్టం లేక, పైగా పిసరంత సిగ్గేసి. "యేదో అయిందిలే" అని తుంచేసింది.

"మీ ఇల్లెక్కడ?" అడిగాడు రాజు.

"పక్కనే శ్రీకాకుళంలో" చెప్పింది.

"బయట చూస్తే చలిగా వుంది. అయినా ఈ బస్టాండ్లోనే పడుకుంటాన్లే-దుప్పటి కూడా లేదు నాకు.

వాడి మాటల్లో అసద్ధ గ్రహించి "పోనీ నాతో శ్రీకాకుళం రారాదూ" అంది నవ్వుతూ.

ఆ మాట కోసమే ఎదురు చూస్తున్నట్లు సంతోషంగా ఒప్పుకుని బయల్దేరుతున్నవాడల్లా టక్కున ఆగిపోయి "నువ్వు సత్యవతిలాంటి దానివి కాదుగదా!" అన్నాడు సందేహంగా.

"నువ్వే నిర్ణయించుకుని రా" నవ్వేస్తూ అంది సుందరి.

రాజు ఆమెతో నడిచాడు.

ఇద్దరూ బస్సెక్కారు.

* * *

గుడిశలో రాజూ-సుందరీ చాపల మీద దూరం దూరంగా పడుకుని వున్నారు.

ఆ రోజుకి రాజు సుందరి యింటికొచ్చి వారం అయింది. ఈ వారం నుంచీ వాడో రూటూ, తనో రూటూ, తిరిగి డబ్బులు సంపాదిస్తున్నారు.

మొదటి రోజు సుందరికో ఆలోచనొచ్చింది. వాడు అద్భుతంగా చిడతలు వాయించగలడు. తను అంతకంటే అద్భుతంగా పాడగలదు. మరి ఇద్దరూ కలిస్తే డబ్బుల వర్షం గదూ? మరుక్షణం అన్పించిందామెకి జీవితానికి సంపాదన కంటే సుఖం కావాలని. అదే ఆలోచన ఆ చీకటి రాత్రి తర్వాత చాలా సార్లొచ్చిందామెకి.



లైట్స్ ఆఫ్

సినిమా డైరెక్టర్ దామోదర్రావుకి పెళ్ళయింది

ఓ రోజు భార్య దగ్గరకు రాగానే "యాక్షన్...." అన్నాడు అలవాటుగా.

వెంటనే భార్య యాపిల్స్ కోసుకునే కత్తి చేతిలోకి తీసుకుంది

"కట్...." అన్నాడు దామోదర్రావు

యాపిల్‌ముక్క కోసి చేతికిచ్చింది.

"లైట్స్ ఆఫ్...." అన్నాడు.

అంతే....!

—జి రామ్మూర్తి (పెదకాకాని)

ఆ రాత్రి వాడు, అదే ఆ బండవాడు తనని పాడు చేస్తున్నాడు. అన్న భయం, బాధకంటే. వాడలా తనని పిప్పి చేస్తుంటే పుట్టిన సుఖమే గొప్పగా అన్పించింది. అందుకేనేమో అలా నిశ్శబ్దంగా వుండిపోయిందా క్షణాన. ఇన్నేళ్ళ తన జీవితంలో తనశరీరాన్ని మగాడు కోర్కెతో తాకడం అదే ప్రథమం. అందులో అంత అనుభూతి వుందని ఆమె తెల్సుకోడం కూడా అదే ప్రథమం. కానీ వెలుగొచ్చివాడు తననేం చెయ్యకుండా చేసింది.

ఆ నాటినుంచీ ఆమెకి సంపాదన మీద మోజు చచ్చింది. నిద్రాణమైన కోర్కెల కదంబం కృష్ణపాదమున్న పాములా పడగ విప్పింది. మగవాడితో జీవితం కోసం ఇప్పుడామె పరితపిస్తూంది.

అలా అలా ఆలోచిస్తూ ఇంకో అయిదు రోజులు గడిపింది.

చివరికి తెలిసిందేమిటంటే-కళ్లున్న యే మగాడూ తనతో జీవితాంతం కాదుగదా. క్షణం అంతం అయ్యేంతవరకూ గడపడానికి ఇష్టపడడని. మరెలా?

అన్నట్టు రాజు?

ఔను. మొదటి నుంచీ యేదో ఆశ లోలోపల దాచుకునే వాడ్ని తనతో తీసుకొచ్చింది. తన వయసూ, విషయాలూ, కురూపితనం లౌక్యంగా వాడికి చెప్పకండా, వాడి విషయాలన్నీ సేకరించింది.



### మూఢ నమ్మకాలు

"మూఢ నమ్మకాలమీద నేనో మంచి వ్యాసం రాశానోయ్" అన్నాడు మధు, రఘుతో

"అలాగా....ఏ పత్రికకయినా పంపించలేక పోయావా?" అన్నాడు రఘు.

"అదే....మంచిరోజు చూసి పంపిద్దామని...." మెల్లిగా అన్నాడు మధు

—కె జయారామం (వేడంగి)

కానీ, వయసులో తనకంటే పదేళ్ళు చిన్నవాడయినా ఆ రాజుతో పూహించుకుంటుంటే తనకే చిరాగ్గా, తనమీద తనకే ఏహ్యంగా వుంది.

ఆదే విషయమై ఇంకో రెండు రోజులు ఆలోచించింది. తన అవసరం తప్పలేదు అని తీర్పిచ్చింది. ఆత్మమట్టుకు ఘోషిస్తూనే వుంది.

వాడికి తన వయసూ, వగైరాలూ తెలిస్తే పారిపోవడం ఖాయం. తన గొంతును విని వాడికంటే చిన్నదని మోసపోతున్నాడు పిచ్చి వెధవ.

తను చెప్పకుండా జాగ్రత్తపడ్డా రేపన్నా తాము యిద్దరూ కల్సి తిరుగుతుంటే యెవరో వొకడు అడిగి తీరుతారు "మీరిద్దరూ అక్కా తమ్ముళ్ళా?" అని అనంతరం అంతా తెల్సిపోతుంది రాజుకి.

అయితే, మరైతే మరేం చెయ్యాలి?

సుందరి బుర్ర బద్దలవుతూంది. పుట్టాకా ఇంత తీవ్రంగా ఆలోచించే అవసరంఎప్పుడూ రాలేదు.

మొత్తంమీద సుందరి ఆశకో అంతు దొరికింది.

ఆ రాత్రి రాజుతో అంది—

"రాజూ!"

"వూఁ"

"మనం కల్సి వుందామా?"

"కలిసి వున్నాంగా?"

"అబ్బా! నువ్వు చిన్నపిల్లాడివి నీకేం అర్థంకాదు"

"నువ్వు నా కంటే యేమాత్రం పెద్దదానివేంటి?"

కంగుతుంది రాజు ప్రశ్నకి. క్షణంలో సర్దుకుని "అబ్బే....నేను నీ కంటే రెండేళ్ళు చిన్నదాన్ని"

"మరెందుకలా అన్నావ్?"

"లేకుంటే.... నేనన్నది నీకేం అర్థంకాదు మనిద్దరం జీవితాంతం భార్యా భర్తలుగా కల్సే వుందామా అంటే కల్సే వున్నాంగా అంటే యింకేం అనను?" సిగుతో లజ్జగా అంది.

ఆమె మాటకి రాజేం జవాబియ్యలేదు. ఆలోచిస్తున్నాడు. సుందరి మాటా పాటా తియ్యగా వుంటాయ్. యిక మనిషి యెంతటి అందగత్తో! రాత్రుళ్ళు సుందరి పంచన పడుకోవడంవల్ల వయసు తెగ పోరు పెడ్తూంది. చాలా సార్లు సుందరి పక్కలోకొచ్చి లేపుదామా అన్నంత ఆవేశం కలిండి.

రాజు వొప్పుకున్నాడు.

చాలా ఆనందించిన సుందరి ఆనందంగానే అంది—

"మరయితే నాదో కోరిక రాజూ!....మనం వెంటనే యీ వూరు విడిచిపెట్టి దూరంగా వెళ్ళిపోదాం"

"ఎక్కడికెళ్దాం?"

"మరో రాష్ట్రం—మన భాష కాని భాష మాట్లాడుకునే ప్రాంతంలో మనిద్దరం కలకాలం కల్సి బ్రతుకుదాం"

"ఇక్కడ బాగానే వుందిగా.... అంతదూరం యెందుకు సుందరీ?" రాజువేసిన ప్రశ్నకి మళ్ళీ తికమక పడింది సుందరి. క్షణంలో వో ఆలోచన మెరిసింది. "అదికాదు రాజూ! యిక్కడ మనం కల్సుంటే చూసిన జనం గుడ్డి మొగుడు పెళ్ళాల్రా, అడుక్కునే వెధవలకి పెళ్ళి కావాల్సొచ్చిందా! అని హేళన చేస్తూ మన గుడ్డి తనాన్ని క్షణ క్షణం గుర్తు చేస్తారు." నరకమనుభవిస్తూ మనం బ్రతకలేం"

ఆమె మాటల్లో యదార్థం వుందనిపించింది రాజుకి, వెంటనే "సరే" అన్నాడు.

'అమ్మయ్య'! అనుకుంది. ఈ పలాయనంలో తన కీలక రహస్యం వాడికి అర్థం కానందుకు చాలా సంతోషిస్తూ.

* * *

మన్నాడే ఆమదాల వలసలో ఆగే హౌరా మెయిలెక్కారిద్దరూ.

మద్రాసు వెళ్ళారు అక్కడకూడా తెలుగు మాటలు విన్పించేసరికి బస్సెక్కారు.

భస్సు కన్యాకుమారిలో ఆగింది.

నేల ఆఖరి అంచుకొచ్చేశామని, యిక్కడ్నుంచి నీరు తప్ప యింకేం వుండదని,


## నూతన యవ్వనం పొందండి



సెక్సు వ్యాధులను నివారించుటలో ప్రఖ్యాతి గాంచిన సెక్సు వైద్యులు. జీవితసుఖము లేనివారు. నరముల బలహీనత, ధాతు బలహీనత, సర్వవిధముల శక్తిని వృద్ధి చేయుటకు శక్తివంతులుగా, యవ్వన సంతోషములతో ఆనందమనుభవించండి అనేక విధములుగా సాధారణ చికిత్స వలన ప్రయోజనము లేక విసుగు చెందినవారు సర్వ విధముల సుఖము పూర్తిగా పొందియున్నారు మీరు నిరుత్సాహముగా చాలాకాలమునుండి బాధపడుతున్నట్లయితే మాతో సంప్రదించండి దీర్ఘరోగములకు, చర్మ వ్యాధులకు చికిత్స పొందవచ్చును. సెక్సు బలహీనతలకు జయప్రదముగా చికిత్స చేయునని ప్రసిద్ధి పొందియున్న ప్రధాన వైద్యులు ...

**కవిరాజ్. డా॥ డి. హనుమంతరావు LIMS**

మహంకాళీ వీధి, సికింద్రాబాద్. (మహంకాళీ పోలీస్ స్టేషన్ వెనుక)

సంప్రదించు సమయం: ఉదయం 8 నుండి 12 వరకు

పగలు 3 నుండి 7 వరకు

ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకే

సలహాఫీజు రు. 8 లు, మందుల చార్జీలు ప్రత్యేకం.

నోట్ ప్రతినెల, 4-5 తేదీలలో విశాఖపట్నం, హోటల్ ఊటి, డాబాగార్డెన్స్ ఫోన్: 62493

ఇక్కడివాళ్ళు తెలుగు మాట్లాడరని వాళ్ళు తెల్సుకున్నారు.

ఒకరికొకరు ఆసరాగా నడుస్తూ గాంధీ మంటపం పక్కన మూడు సముద్రాలూ సంగమమయ్యే చోట యిద్దరూ ఆనందంగా స్నానమాడుతుండగా తెలుగు మాటలు విన్పించాయి. అవి కన్యాకుమారిని దర్శించడానికొచ్చిన యాత్రికులవి.

వెంటనే మూటాముల్లె సర్దింది సుందరి.

ఆ వూరి పేరు త్రివేంద్రం. ఖాయంగా అక్కడెవరూ తెలుగు మాట్లాడటంలేదు. సుందరికి పరమానంద భరితమైంది.

అలాగే వాళ్ళు పాడే తెలుగు పాటలువిని యెవరూ డబ్బులు వెయ్యడంలేదు. సుందరేం లెక్కచెయ్యలేదు. యిన్నాళ్ళు సంపాదించింది యిద్దరి భుక్తికి ఆధారం అయింది.

ఆర్నెల్లలో యిద్దరూ మళయాలం సినిమా పాటలు నేర్చుకున్నారు. కానీ, వాళ్ళు పాడే వచ్చీరాని పాటలు విని యెవరూ డబ్బులు వెయ్యడంలేదు. సుందరి సంపాదనంతా హారతయింది. తిండికి కానకష్టం ఔతూంది యింత దూరం లాక్కొచ్చినందుకు రాజు తిద్తున్నాడు, సుందరిని.

ఆ రోజు మళయాళీ బస్ కండక్టర్ రాజునడిగాడు మళయాలంలో—

"రెండు పేరయుం కండాల్ ఆంగళయుం, పెంగళుం పోలె తొన్నునల్లో?"

ఆ మాటలు రాజుకర్థమయ్యాయ్ దూరంగా నిలబడివున్న సుందరికికూడా అర్థమయ్యాయి. అనంతరం శిల్పంలా నిలబడిపోయింది సుందరి.

"నా గురించి రాజుకి తెలియకూడదని యీ భాషకాని భాష మాట్లాడే ప్రాంతానికి తీసుకొచ్చాను. కాని, యిక్కడ కొన్నాళ్ళుంటే యీ భాషే మా కర్థమవుతుందనే విచక్షణ నాకు లేకుండా పోయిందే–యీ ప్రపంచంచా రాజుకి తెలీకండా రహస్యంగా బ్రతికేదెక్కడ దేవుడా!!." అని మనసులోనే వలవలా యేడ్చింది సుందరి.

కానీ, అప్పటికే రాజుకి తన గురించి మొత్తం తెల్సిపోయిందా కండక్టరు భాష ద్వారా.


గ్రాడ్యుయేట్ కాలేరా?
బి.ఎ./బి.కామ్ 'ఎంట్రన్స్'

ఎట్టి విద్యార్హతా లేకుండా 20 సం॥ నిండిన వారు ఒక్క సం॥లో ఎంట్రన్స్ వ్రాసి (ANDHRA UNIVERSITY) B.A./B.COM ఇంగ్లీషు/తెలుగు మీడియం లో చదువవచ్చును అత్యున్నత పోస్టల్ ట్యూటర్ల శిక్షణ, తేలిక పద్ధతిలో వ్రాయబడిన నోట్సు, తక్కువఫీజు వివరములకు ప్రాస్పెక్టసు రూ. 3/- ఎం.ఒ.

DIRECTOR
SREE LAXMI TUTORIALS
VELPULAVARI St., WAHAB CHOWK.,
TENALI-522 201 (A.P)





వెలువడినవి
ప్రియమైన పాఠకులకు
విలువైన ప్రచురణలు

గోపీచంద్ రచనలు
• పండిత పరమేశ్వరశాస్త్రి వీలునామా — 15.00
• యమపాశం — 12.50
• అసమర్థుని జీవయాత్ర...10.00

(ఆర్. సంధ్యాదేవి రచనలు)
• మువ్వల మురళి — 14.00
• ప్రేమ మకుటం — 15.00
• హరి చందనం — 12.50

కొవిలిపాటి విజయలక్ష్మి • రత్న పరాజయం — 11.00
నలుగురు ప్రసిద్ధ రచయిత్రుల గొలుసు నవల అపరాజిత 11.00
మల్లాది వెంకట కృష్ణమూర్తి నూతన నవలలు
• స్రవంతి — 12.00 • బ్రతుకు భయం — 8.00
• బలికోరిన వజ్రాలు — 10.00 • మిసెస్ పరాంకుశం — 8.00

డీలక్స్ పబ్లికేషన్స్
ఏలూరురోడ్
విజయవాడ-2